# విషయ సూచిక

## నోబెల్ వ్యాసాలు


1. ఒక్టావియో లొజానో పజ్........................................................ 1
2. వర్ణ వివక్షపై ఎత్తిన కత్తి నాడిన్ గార్డిమర్ సాహిత్య సృష్టి ....................... 17
3. నాడిన్ గార్డిమర్ ఆరు కథల పరిచయం........................................ 20
4. ఈనాటి ఇతిహాసం................................................................ 28
5. రెండు ప్రపంచాల్లోని కాందిశీకుడు డెరెక్ వాల్కాట్.............................. 33
6. విషాద స్వర్గాల్లో వర్ణ శాపగ్రస్తులు – టోనీ మారిసన్ .......................... 37
7. చరిత్రా, విధీ చేసే మానని గాయాలు కెంజాబురో ఓయి ప్రపంచం ........... 41
8. గతమూ... మతమూ... సీమస్ హేనీ కవితా సమస్య.......................... 47
9. విషాద వర్తమానంలో మాటల వెదకులాట విస్లావా సింబోర్స్కా ............... 52
10. రంగస్థల విదూషకుడూ సంస్కర్తా – డారియో ఫో ............................. 57
11. కాలదర్పణంలో మానవ హింసావలోకనం!
    హోసె సరమాగో సాహిత్యం ....................................................... 62
12. ఉన్మాద బాల్య దృష్టితో చరిత్రావగాహన గుంతర్ గ్రాస్ సాహిత్యం............. 68
13. రచ్చ గెలిచిన రచయిత గావో జింగ్ జియాన్.................................. 73
14. అతడనేక మాతృభూముల నిరాశ్రయుడు ....................................... 77
15. మహా ప్రళయంలోంచి మోసులెత్తిన ఆశలు ...................................... 81
16. వర్ణ వివక్షల కలియుగ దర్శనం – జె.యమ్.కొయెట్జే సాహిత్యం ............... 88
17. ఎల్‌ఫ్రీడి ఎలినెక్ ............................................................... 92
18. హెరాల్డ్ పింటర్................................................................. 103
19. ఒర్హాన్ పాముక్ సాహిత్యం..................................................... 116
20. డోరిస్ లెస్సింగ్................................................................. 131
21. జె.ఎమ్.జి. లె క్లెజియో సాహిత్యం –
    కలోనియలిజమ్ సృష్టించే మానవ నరకాలు .................................. 144
22. నియంత నీడలో కావ్యసృష్టి నోబెల్ విజేత హెర్టా ముల్లర్ సాహిత్యం ......... 156

23. ఓడిన మనుషుల కథలూ, వ్యథలూ...
మారియో వర్గాస్ లోసా సాహిత్యం ........ 160
24. ప్రకృతి ప్రియుడు టోమస్ ట్రాన్స్ ట్రోమర్ ........ 166
25. నోబెల్ ఎవరికి? ........ 171
26. మాట్లాడని మాంత్రికుడు మో యాన్ ........ 176
27. నోబెల్ గంధం ఎవరికి? ........ 181
28. కథల రాణి ఏలిస్ మన్రో ........ 185
29. చరిత్ర దారుణాలకు వర్తమాన దర్పణం-పాట్రిక్ మోడియానో ........ 193

## అనువాద కథలు

30. అద్దమూ, ముసుగూ ........ 201
31. అంతిమ తీర్పు ........ 206
32. భలే పని ........ 212
33. సైకత గ్రంథమ్ ........ 228
34. పందెం ........ 233

## ఇతర వ్యాసాలు, రచనలు

35. ఎడిటర్స్ ఎడిటర్ - విలియం షాన్ ........ 247
36. గజల్ షహెన్ షా మెహదీ హసన్ ........ 252
37. నాకు తెలిసిన ఆర్కే లక్ష్మణ్ ........ 257
38. హార్డ్‌వర్క్ = బాపు ........ 261
39. నాకు తెలిసిన హుసేన్ బాబా ........ 265
40. బహుముఖీన కళావిన్యాసం మణీదా! ........ 270
41. ఆనాటమీ పాఠం ........ 274
42. సానుభూతి (నాటిక) ........ 276

**1990**

# ఒక్తావియో లొజానో పజ్

**మె**క్సికన్ కవీ, వ్యాస రచయితా, డిప్లొమాట్ ఒక్తావియో పజ్‌కి 1990వ శతాబ్దపు నోబెల్ సాహిత్య పురస్కారం లభించింది. ఇరవయ్యో శతాబ్దపు ముఖ్య కవులలో, స్పానిష్ కవులలో అత్యుత్తమ స్థానంలో పజ్‌ని విమర్శకులు వుంచుతారు. ఇతడి రచనలకి ప్రపంచంలో కవులకి ఇచ్చే ముఖ్య పురస్కారాలెన్నో లభించాయి. వాటిలో ప్రధానంగా – మిగుయెల్ డి సెరవాంటెజ్ ప్రైజ్ (1981), న్యూస్టాడ్ ఇంటర్నేషనల్ పురస్కారం సాహిత్యానికి (1982), నోబెల్ ప్రైజ్ (1990).

## ఒక్తావియో పజ్ జీవితం

ఒక్తావియో పజ్‌కి సాహిత్య ప్రపంచంతో పరిచయం చాలా చిన్నతనంలో జరిగింది. అతడి తాతగారి ఇంటిలో పెద్ద గ్రంథాలయం వుండేది. దాని పుస్తకాలను చదవడం అలవాటు చేసుకున్నాడు. అతడు ఏమి చదువుతున్నాడో ఎవరూ పట్టించుకునేవారు కాదు. ఆ లైబ్రరీ నిండా క్లాసికల్, మెక్సికన్, యూరోపియన్ సాహిత్య గ్రంథాలుండేవి. అతడి మొదటి రచనల మీద ప్రముఖంగా ప్రభావం చూపిన రచయితలు గెరార్డో డీగో, యువాన్ రామొ హెమినిజ్, ఆంటోనియో మచాడో. టీనేజర్ పజ్ తన కవిత మొదటగా Cabellara రాశాడు. ఆపైన తన పందొమ్మిదవ ఏట తన మొదటి కవితా సంకలనం –(Luna Silvertre) (వైల్డ్ మూన్) వెలువరించాడు. 1932లో కొందరు కవి మిత్రులతో కలిసి ఓ సాహిత్య పత్రిక Baranor స్థాపించి 1937వ సంవత్సరంలో తన 23వ ఏట తాను చదువుతున్న లా ని చదవటం మానేసి మెక్సికో సిటీ నుండి యుకటన్ ప్రాంతానికి వెళ్ళాడు. అక్కడ అతడు పేద రైతుల, కార్మికుల పిల్లల కోసం స్థాపించిన బడిలో Meridaలో పని చేశాడు. అక్కడే అతడు తన సుదీర్ఘ కవిత – Between the Stone and the Flower - శిలకీ పుష్పానికీ మధ్య – రాయటం మొదలు పెట్టాడు (1941). ఈ కవిత మీద టి.యస్.ఎలియట్ ప్రభావం వుంటుంది. ఆనాటి భూస్వాముల కింద వుండే మెక్సికన్ Peasants పరిస్థితిని గురించి రాశాడు.

1939లో పజ్‌ని స్పెయిన్‌లో జరుగుతున్న రెండవ అంతర్జాతీయ రచయితల కాంగ్రెస్ ఇన్ డిఫెన్స్ ఆఫ్ కల్చర్ కి ఆహ్వానం వచ్చింది. ఆ రోజులలో స్పెయిన్‌లో అంతర్యుద్ధం

జరుగుతున్నది. పజ్ రిపబ్లికన్ విభాగానికి తన మద్దతు ఇచ్చాడు. ఫాసిజమ్‌ని ఎదిరించాడు. మెక్సికోకి తిరిగి వచ్చాక – ఓ సాహిత్య పత్రిక Taller – వర్క్‌షాప్‌ని 1938లో స్థాపించి దానిని 1941 వరకూ నడిపాడు. 1937లో అతడు ఎలినా గారోని వివాహం చేసుకున్నాడు. ఆమెకు మెక్సికోలోని ముఖ్య రచయిత్రిగా పేరు వుంది. వాళ్ళు 1935లో కలిశారు. వారికి ఓ కూతురు హెలీనా వుంది. తర్వాత ఈ జంట 1959లో విడాకులు తీసుకున్నారు.

1943లో పజ్‌కి యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కిలీలో చదవటానికి ఓ గుగెన్ హీమ్ ఫెలోషిప్ వచ్చింది. రెండేళ్ళ తర్వాత అతడు మెక్సికన్ విదేశాంగ శాఖలో మెక్సికన్ డిప్లొమాట్‌గా కొన్నాళ్ళు న్యూయార్క్‌లో పనిచేశాడు. 1945లో అతడిని పాంప్ పారిస్ పంపారు. అక్కడే అతడు తన పుస్తకం The Labyrinth of Solitude ని రాశాడు. ఈ పుస్తకాన్ని New York Times పత్రిక ఆధునిక మెక్సికో దేశ విశ్లేషణగా వర్ణించింది. ఈ పుస్తకంలో పజ్ తన స్వదేశీయులకు, అక్కడి వ్యవస్థలను వాటి ప్రత్యేకతలను విశ్లేషణాత్మకంగా పరిశీలించాడు.

1957లో పజ్ తన సుదీర్ఘ కవిత Sun Stone రాశాడు. ఇది 589 పంక్తులున్న కవిత. పాశ్చాత్య సారస్వత ప్రపంచంలో ముఖ్య కవితలలో ఒకటి.

SUN STONE

Willow of crystal, a poplar of water
A pillar of fountain by the wind drawn over
tree that is firmly rooted and that dances
turning course of a river that curving
advances and retreats, goes round about,
arriving forever.

అంటూ ప్రారంభమవుతుందీ కవిత. చివరికి అదే పంక్తులతో అంతమవుతుంది. 1952లో అతడు ఇండియాకి మొదటిసారిగా వచ్చాడు. అదే సంవత్సరం అతడు టోక్యోలో చార్జ్ డి ఎఫయిర్స్‌గా తర్వాత జెనీవా, స్విట్జర్‌లాండ్‌లో పని చేశాడు.

1959లో అతడు మెక్సికో సిటీకి తిరిగి వచ్చాడు. "లిబర్టీ అండర్ ఓత్" అన్న సంకలనం తర్వాత పెరూ వెళ్ళాడు. 1962లో అతడు మెక్సికో రాయబారిగా ఇండియా వెళ్ళాడు.

ఇండియాలో వున్నప్పుడు పజ్ ఎన్నో రచనలు చేశాడు. వాటిలో ముఖ్యమైనది "ది మంకీ గ్రమేరియన్." ఇండియాలో అతడు ఆ రోజులలో అక్కడ వున్న "హంగ్రీ జనరేషన్" కవులనూ, ఇతర రచయితలనూ కలిశాడు. వారి మీద అతడి ప్రభావం వున్నది.

1965లో అతడు మారీ హొూసె ట్రావిస్ అనే ఫ్రెంచ్ మహిళను వివాహం చేసుకున్నాడు. ఆమె పజ్ జీవితకాలంలో మిగిలిన భాగమంతా భార్యగా వున్నది. 1968లో అతడు మెక్సికన్